కల్యాణలక్ష్మిని వినియోగించుకోవాలి

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

ఉండవెల్లి, అక్టోబర్ 11 : మండలంలో అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే విజయుడు కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయిజ, రాజోళి మండలాలకు చెందిన 136మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆడ పిల్లల పెండ్లి కోసం అందజేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ మూబారక్ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

గద్వాల, అక్టోబర్ 11 : ప్రమాద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గట్టు మండలంలోని ఆలూరు గ్రామానికి చెందిన ఆంజనేయులు విద్యుత్‌షాక్‌తో మరణించగా ప్రభుత్వం నుంచి మంజూరైనా రూ.5లక్షల విద్యుత్ ప్రమాద బీమా చెక్కును మృతుడి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు, రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎర్రమట్టి వీధికి చెందిన జమ్మన్న కూతురు వైష్ణవి ఎంబీబీఎస్‌లో సీటు సాధించగా వైష్ణవిని ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. మంచిగా చదువుకొని భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, నాయకులు ఆనంద్‌గౌడ్, రామయ్యశెట్టి, తిమ్మప్ప, ఆంజనేయులు, రాము, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాబర్, కౌన్సిలర్ మురళి, రిజ్వాన్, గోవిందు పాల్గొన్నారు.

దుకాణాల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, అక్టోబర్ 11 : వనపర్తి పాత మార్కెట్ యార్డులో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయ దుకాణాల ఎంపిక పారదర్శకంగా ఉండాలని, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులకు సూచించారు. డిప్పు ద్వారా చేపట్టిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమానికి స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్‌సీ క్యాటగిరి ప్రకారం ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరాలని ఇందులో ఎలాంటి పొరపాటు జరుగకుండా చూసుకోవాలని సూచించారు. ఎంపికైన లబ్ధిదారుల వివరాలను కేటగిరి వారిగా ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డు జిల్లా అధికారి స్వరంజిత్‌సింగ్, టెలికం బోర్డు మెంబర్ శంకర్‌ప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌లో ఆయుధ పూజలు

ఆయుధపూజ చేస్తున్న నాయకులు

వడ్డేపల్లి/ధరూరు, అక్టోబర్ 11 : విజయదశమిని పురస్కరించుకొని శుక్రవారం వడ్డేపల్లి, రామాపురం విద్యుత్ సబ్‌స్టేషన్‌ల్లో ఏఈ చిన్న సుబ్బారాయుడు ఆధ్వర్యంలో ఆయుధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వారి పనిముట్లను పూజలో ఉంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ధరూరు మండలంలోని మార్లబీడు గ్రామంలోని సబ్‌స్టేషన్‌కు బీఆర్ఎస్ నాయకులు ఆయుధ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం దసరా పండుగను పురస్కరించుకొని నాయకుడు శ్రీరాములు ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్‌లో ఆయుధ పూజ చేపట్టారు. కార్యక్రమంలో లైన్‌మెన్ భాస్కర్, గ్రామ పెద్దలు సవారన్న, వెంకట్‌రెడ్డి, తిమ్మన్న, లైన్ ఇన్‌స్పెక్టర్ నాగన్న, లైన్‌మెన్ తిరుపాల్, సిబ్బంది రాఘవేంద్ర, ప్రభాకర్, కొండ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, **LAYAKAT ALI** S/o: **USMAN ALI**, Passport No : **E 4629059** R/o : 11-10/A, Gundmal Village, Narayanpet - 509339. Changed my name as **LAYAK ALI.**
NT-MBNR

CHANGE OF NAME
★ I, **MOHAMMED ABDUR RAHMAN** S/o **MOHAMMED ABDUL ALEEM**, Passport No : **K 6416703**, R/o : 3-1-129/A, Makka Masjid, Veerannapet, Mahabubnagar - 509001, Changed my name as **MOHAMMED ABDUL RAHMAN.**
NT-MBNR

CHANGE OF NAME
★ I, **JAMEELA** W/o **SHAIK RAFEEQ AHMED**, R/o : 3-4-67, Madina Masjid, Mahabub Nagar - 509001, Changed my name as **JAMEELA BEGUM**
NT-MBNR

ఇల్లు అమ్మబడును
★ వనపర్తిలోని చాణక్య హైస్కూల్ సమీపంలో 227 చదరపు గజాలు గల ఇల్లు అమ్మకానికి ఉంది. సెల్: 8712121097 ను సంప్రదించండి.
NT-MBNR

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

లైంగిక వేధింపులకు పాల్పడితే చర్యలు

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

బాలల హక్కుల పరిరక్షణ పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్

గద్వాల, అక్టోబర్ 11 : 18 సంవత్సరాల లోపు బాల బాలికలపై లైంగిక వేధింపులు చేయడం నేరమని, అలా చేసిన వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు అమలవుతాయని కలెక్టర్ సంతోష్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల హక్కుల పరిరక్షణ పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా వేధింపులకు పాల్పడిన వారిపై తగిన శిక్షలు విధింపబడతాయని చెప్పారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు జరిగితే లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 ప్రకారం వేధింపులకు పాల్పడిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష లేదా రూ.లక్ష జరిమానా విధించ బడుతుందని కలెక్టర్ తెలిపారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనుల్లో పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనిన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్లకు, 21 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న మగ పిల్లలకు వివాహం చేయడం నేరమన్నారు. పిల్లల, మహిళల భద్రత, అత్యవసర పరిస్థితిలో టోల్‌ఫ్రీ నెంబర్లు చైల్డ్‌లైన్ 1098, పోలీస్ 100 సంప్రదించాలన్నారు.

కమిటీలు ఏర్పాటు చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కోసం గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై అదనపు కలెక్టర్లు నర్సింగరావు, లక్ష్మీనారాయణలతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీల్లో స్వీయ సహాయ గ్రూపుల నుంచి మహిళలు ఎస్సీ, ఎస్టీ, బీసీ సభ్యులను చేర్చాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, డీడబ్ల్యూ సుధారాణి పాల్గొన్నారు.

దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలి

గద్వాల, అక్టోబర్ 11 : కుటుంబ సభ్యులతో దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన ఛాంబర్‌లో దసరా పండుగను పురస్కరించుకొని హమాలీలకు, కూలీలకు, స్వీపర్లకు బోనస్, దుస్తువులు, ప్రోత్సాహక నగదను జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంఎల్ఎస్ పాయింట్స్‌లో హమాలీలు, స్వీపర్లుగా విధులు నిర్వహిస్తున్న వారికి బోనస్‌తోపాటు దుస్తులు అందజేశామన్నారు. ప్రతి హమాలీకి రూ.6500 నగదు, స్వీట్‌బాక్స్ బదులుగా రూ.800నగదు, రెండు జతల యూనిఫాంలు, కుట్టు ఖర్చుల కోసం రూ.1300వందలు, ఆడ కూలీలకు రెండు జతల యూనిఫాంతోపాటు బ్లౌజుల కుట్టుకు రూ.100 చొప్పున నగదు అందజేశారు. స్వీట్ బాక్స్ బదులుగా రూ.800 నగదు ఇచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, పౌరసరఫరాల అధికారి స్వామికుమార్ పాల్గొన్నారు.

దుర్గామాతకు ఒడిబియ్యం సమర్పణ

అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పిస్తున్న మహిళలు

వనపర్తి టౌన్, అక్టోబర్ 11 : జిల్లా కేంద్రంలోని వల్లబ్‌నగర్‌లో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి శుక్రవారం ఒడిబియ్యం, సారెను కౌన్సిలర్ అలేఖ్యతిరుమల్, బీఆర్ఎస్ నాయకురాలు సాయిలీల, గీత, లక్ష్మి ద్వారా సమర్పించారు. అనంతరం నియోజకవర్గ, పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఉన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

దుర్గామాతకు పూజలు చేస్తున్న మాజీ మంత్రి

గోపాల్‌పేట, అక్టోబర్ 11 : మండలకేంద్రంలోని దుర్గామాత వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ మంత్రిని గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరారు. గ్రామస్తులకు దసరాపండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ మీడియా కన్వీనర్ నందిమళ్ల అశోక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాలరాజు, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ కోఆప్షన్ సభ్యులు మతిన్, రాజేశ్‌గౌడ్, శ్రీనివాసులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

మదనాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్

మదనాపురం, అక్టోబర్ 11 : వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు దరి చేరకుండా ఉంటాయని వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం మదనాపురం, కొత్తకోట మండలాల్లో అధికారులతో కలిసి కలెక్టర్ పర్యటించారు. కొత్తకోట మండలం కానాయపల్లిలో పర్యటించి డ్రైడే నిర్వహణను పరిశీలించారు. గ్రామంలో ఇటీవల డెంగ్యూ బారిన పడిన వారి ఇంటిని సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విషజ్వరాల బారిన పడకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలోని వీధుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రత గురించి ఆశ వర్కర్లు అవగాహన కల్పిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అం తకుముందు కొత్తకోటకు మంజూరైన 50 పడకల దవాఖాన కోసం తాసీల్దార్‌తో కలిసి గుంపుగట్టు సమీపంలో స్థల పరిశీలన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సందర్శన, ప్రాథమిక ఆ రోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. కొత్తకోట, మదనాపురం మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ సందర్శించి దవాఖానలో పలు వార్డులను కలెక్టర్ పరిశీలించారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణుల డెలవరీల వివరాలను అడిగిన కలెక్టర్ మెరుగైన పనితీరు కనబరిచిన సిబ్బందిని అభినందించారు. అనంతరం మదనాపురం మండలంలోని (వనపర్తి రోడ్) రైల్వే స్టేషన్‌లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను సందర్శించి ఎలా నడుస్తోంది, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కొత్తకోట, మదనాపురం తాసీల్దార్లు వెంకటేశ్వర్లు, అబ్రహం లింకన్, ఎంపీడీవో ప్రసన్నకుమారి, వైద్యశాఖ, ఏవో సాయినాథ్‌రెడ్డి, పీవో పరిమళ, వైద్యాధికారులు భవానిరెడ్డి, ఆసియా బేగం పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్స్ పోటీలు

గద్వాల అర్బన్, అక్టోబర్ 11 : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్‌డేన్ పురస్కరించుకుని ఫొటోగ్రాఫర్లకు ఫొటోగ్రఫీ, అదేవిధంగా షార్ట్ ఫిల్మ్‌కు సంబంధించి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తోట శ్రీనివాసరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూఢ నమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ, పోలీసుల కీర్తి ప్రతిష్టలు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మత్తు పదార్థాల సేవనం వంటి అనర్థాలు పెంపొందించే అంశాలకు సంబంధించి గతేడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది అక్టోబర్ వరకు తీసిన మూడు ఫొటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే ఈనెల 20వ తేదీలోగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అందజేయాలన్నారు. వివరాలకు 8712661828 నెంబర్‌ను సంప్రదించాలని, అలాగే ఈనెల 21న జరిగే ఫ్లాగ్ డే కార్యక్రమంలో యువత పాల్గొనాలని తెలిపారు.

మహిషాసురమర్ధినిగా దుర్గాదేవి

- వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన అమ్మవారు
- పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ దంపతులు
- ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల వ్యాప్తంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల్లో, ఆలయాల్లో మండపాలను ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఒక్కోరోజు ఒక్కో అలంకరణలో భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆయా ఆలయాలు, మండపాల వద్ద అమ్మవారిని సిద్ధిధాత్రి దేవీగా, మహిషాసురమర్ధిని అలంకరణలో పూజించారు. అలంపూర్ క్షేత్రంలో జోగులాంబ దేవీ సిద్ధిధాత్రి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. తొమ్మిదో రోజు జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్ దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మహిళలు కుంకుమార్చన, భక్తులకు అన్నదానం చేశారు.

- నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, అక్టోబర్ 11

అలంపూర్ : పట్టువస్త్రాలతో కలెక్టర్ సంతోష్

అయిజ : మహిషాసురమర్ధిని అలంకరణలో కాళికాదేవి

గద్వాలటౌన్ : ముడుపుల ఆంజనేయస్వామి ఆలయంలో అమ్మవారు

వడ్డేపల్లి : మహిషాసుల మర్ధిని అవతారంలో అమ్మవారు

పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం

- డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు

పెబ్బేరు, అక్టోబర్ 11 : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం చేకూరుతుందని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు అన్నారు. పెబ్బేరు పట్టణంలో శుక్రవారం డ్రైడే డ్రైడే సందర్భంగా ఆయన పలు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశుభ్రత పాటిస్తేనే వ్యాధులకు దూరంగా ఉంటామని, ముఖ్యంగా నిల్వ నీటి వల్ల దోమలు వృద్ధి చెంది రోగాలకు మూలమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, పీహెచ్‌సీ వైద్యుడు హరినాథ్‌రెడ్డి, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి కుమార్, సీహెచ్‌వో శ్రీనివాస్‌జీ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణకు చర్యలు చేపట్టాలి

పాన్‌గల్, అక్టోబర్ 11 : డెంగ్యూ, మలేరియా వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని మండల వైద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. డ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కదిరేపాడు గ్రామంలో ఆయన వైద్య బృందంతో కలిసి పలు కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో గొంతునొప్పి, అధిక జ్వరం, కడుపునొప్పి, కీళ్ల నొప్పులు, ముక్కునుంచి నీరు కారడం, వాంతులు, విరేచనాలు, తీవ్రమైన నీరసం తదితర లక్షణాలుంటే ప్రభుత్వ దవాఖానలో వైద్యులను సంప్రదించాలన్నారు. దోమలు కుట్టకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శాంతమ్మ, రాంచందర్, మదన్‌గోపాల్, జయలక్ష్మి పాల్గొన్నారు.

ఎంబీఏ కోర్సులో తక్షణ ప్రవేశాలు

గద్వాలరూరల్, అక్టోబర్ 11 : గద్వాల పట్టణ పరిధిలోని నది అగ్రహారం వద్ద ఉన్న ప్రభుత్వ పీజీ సెంటర్‌లో ఎంబీఏ కోర్సులో మిగిలిన ఖాళీల భర్తీకి ఐసెట్ వారి ఆదేశాల మేరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఐసెట్ అర్హత సాధించి, 50 శాతం మార్కులతో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అన్ని ఈనెల 16వ తేదీలోగా ప్రభుత్వ పీజీ సెంటర్‌లో సంప్రదించాలని కోరారు. ఖాళీగా ఉన్న సీట్ల వివరాలు ఓసీ జనరల్-1, ఎస్సీ జనరల్-1, ఎస్సీ బాలికలు-1, ఎస్టీ జనరల్-2, ఎస్టీ బాలికలు-1, బీసీ-బీ జనరల్-1, బీసీ డీ బాలికలు-1, మొత్తం 8సీట్లు ఉన్నాయని, అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

వడ్డేపల్లి, అక్టోబర్ 11 : మండలంలోని జూలేకల్ గ్రామంలో ఎంవీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలిక సంఘాల సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. ఎంవీ ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ హనిమిరెడ్డి మాట్లాడుతూ బాలికల హక్కులకు రక్షణ కల్పించాలని, బాల్యవివాహాలు చేయొద్దని సూచించారు. గ్రామ యూత్ సభ్యుడు వెంకటేశ్ యాదవ్ చిన్నారులకు మిఠాయిలు, బెలూన్లు, రూ.వెయ్యి నగదు అందజేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ కన్వీనర్ సుధాకర్, శ్రీదేవి, శేఖర్, గోపాల్, మధు, ఆంజనేయులు, కృష్ణారావు పాల్గొన్నారు.

కారుకు నిప్పు పెట్టిన దుండగులు

ఉండవెల్లి అక్టోబర్ 11 : మండలంలోని అలంపూర్ చౌరస్తాలో నివాసం ఉండే టీచర్ శేషన్న తన ఇంటి ఎదుట కారు నిలిపి ఉంచాడు. శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని ఇద్దరు దుండగులు బైక్‌పై వచ్చి కారుపై పెట్రోల్ పోసి నిప్పంటించి పరారయ్యారు. మంటల చేలరేగడంతో కుటుంబ సభ్యులు గమనించి మంటలను ఆర్పివేశారు. కారు అద్దాలు, టైర్లు పూర్తిగా కాలిపోయినట్లు శేషన్న పేర్కొన్నాడు.

అన్నదమ్ముల్ల మధ్య ఘర్షణ

వడ్డేపల్లి, అక్టోబర్ 11 : అన్నలిద్దరు సొంత తమ్ముడిపై దాడికి తెగబడిన ఘటన మండలంలోని తనగల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గుర్రం కిష్టన్న చిన్న కుమారుడు మహేశ్ పొలానికి వెళ్తుండగా అతని అన్నలు రమేశ్, తిమ్మప్ప కలిసి అతనిపై దాడి చేశారు. దీంతో మహేశ్ కాలు విరిగిపోగా, తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం, కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గతంలో కూడా వీరు అయిజ పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. సీఐ టాటాబాబు, హెడ్‌కానిస్టేబుల్ సుంకన్ బాబు కేసు నిమిత్తం గ్రామానికి చేరుకొని విచారణ చేపట్టారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

అమరచింత, అక్టోబర్ 11 :మండల కేంద్రంలోని రైతు ఆగ్రో సేవా కేంద్రంతోపాటు హనుమన్ ట్రేడర్స్, నాగల్‌కడ్మూర్ గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని శుక్రవారం వ్యవసాయశాఖ ఏడీవో దామోదర్ మండల అధికారి అరవింద్‌తో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణంలో పలు రిజిస్టర్లను పరిశీలించి, రైతులకు అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ముత్యపు పందిరి వాహనంపై శ్రీవారు

అయిజ, అక్టోబర్ 11 : శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వయంభూ కట్టకింద తిమ్మప్పస్వామి ఆలయంలో వేంకటేశ్వరస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా శుక్రవారం ముత్యపు పందిరి వాహనంపై భక్తులకు దర్శమిచ్చారు. అలాగే మండలంలోని రాజాపురం గ్రామంలోని స్వయంభూ గుంటి రంగనాథస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత గుంటి రంగనాథుడు ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు.

నేడు శ్రీవారి రథోత్సవం

కట్టకింద తిమ్మప్పస్వామి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారు రథోత్సవంపై ఊరేగనున్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో కట్టకింద తిమ్మప్పస్వామి ప్రత్యేక పూజలు, శమీపూజ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

యువత క్రీడల్లో రాణించాలి

పాన్‌గల్, అక్టోబర్ 11 : గ్రామీణ యువత క్రీడలపై దృష్టి సారించాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి యువసేనా తాలూకా అధ్యక్షుడు శివారెడ్డి అన్నారు. దసరాపండుగ సందర్భంగా శుక్రవారం వాలీబాల్, క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో క్రీడాకారులు ఉన్నారు.

వాల్మీకి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

గద్వాలరూరల్, అక్టోబర్ 11 : మండలంలోని బసల్‌చెర్వు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వాల్మీకి ఆలయం కోసం మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శ్రీనివాసులు రూ.10,016లను విరాళంగా గ్రామ పెద్దలకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు నర్సింహులు, కృష్ణ, రాముడు, బీసన్న, మన్యం, పరశురాముడు, లక్ష్మీనారాయణ, నరేశ్, చిన్న పరశురాముడు ఉన్నారు.

అదనపు కలెక్టర్‌కు బీఆర్ఎస్ నాయకుల వినతి

వినత